
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# గురజాడ సాహిత్యంలో విద్య - కొన్ని సమకాలీన భావనలు

**అంకే శ్రీనివాసులు,**
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ కళాశాల (స్వ.),
అనంతపురము,
సెల్: 9652471652.
email: ankesreenivas@gmail.com

**డా॥ బి. హేమమాలిని,**
తెలుగు అధ్యపకురాలు,
ప్రభుత్వ కళాశాల (స్వ.),
అనంతపురము,
సెల్: 9966792260.
hemamalinibk25@gmail.com

భూస్వామ్యవ్యవస్థ కూలిపోతూ పెట్టుబడిదారి వ్యవస్థ స్థిరపడుతున్న సంధి దశలో గురజాడ జీవించాడు. భూస్వామ్యవ్యవస్థలోని సామాజిక విలువలు ధ్వంసమవుతూ, పెట్టుబడిదారి వ్యవస్థ సమాజానికి కొన్ని కొత్త సాంప్రదాయాలు నేర్పుతున్న కాలమది. రెండు సామాజిక వ్యవస్థల రూపాల్ని, విలువల్ని చాలా నిర్దిష్టంగా అంచనా వేశారు గురజాడ. భూస్వామిక వ్యవస్థ వ్యక్తీకరణ సంస్కృతం, పెట్టుబడిదారి వ్యవస్థ అభివ్యక్తి ఆంగ్లము. ఈ రెండు వ్యవస్థల సంఘర్షణాత్మక రూపాలు మహేశం, వెంకటేశం.

"యీ రోజుల్లో నీ సంస్కృతం చదువెవడిక్కావాలి" అని బాధపడుతున్న వాడు మహేశం. "నాలుగంకెలు బేరీజు వేయడం, వొడ్డీవాశీ కట్టడం కాళిదాసుకేం తెలుసును? తెల్లవాడిదా మహిమ. యేపట్నం యెక్కడుందో యేకొండ లెక్కడున్నయో అడగవయ్యా గిరీశం గార్ని నిలుచున్న పాట్న చెబుతాడు" అని వాపోతూ ఆంగ్లం నేర్చుకోవాలన్న కలలు మహేశానికున్నాయి, అయితే ఆంగ్ల విద్యావిధానాన్ని నేర్చుకుంటున్న వెంకటేశం. "నాకు ఒచ్చిందల్లా చుట్టకాల్చడమొక్కటే పాఠం చెప్పమంటే యెప్పుడూ కబుర్లు చెప్పడంగాని ఒకమారయినా ఒక ముక్క చెప్పిన పాపాన పోయినారు" అని బాధపడుతుంటాడు. మనం పెట్టుబడిదారి వ్యవస్థ విశ్వరూపం చూపిస్తున్న కాలంలో జీవిస్తున్నాం. నేటి విద్యార్థుల్లో అనేకమంది ధూమపానం, మద్యపానాలకు బానిసలయిన స్థితిని చూస్తున్నాం. ఆ మాటనే "నాకు ఒచ్చిందల్లా చుట్ట కాల్చాడ మొక్కటే" అని వెంకటేశం మాటల్లో వ్యక్తమయింది. పెట్టుబడిదారి వ్యవస్థ విద్యావిధానం ఎలాంటిది? శ్రీశ్రీశ్రీ అగ్నిహోత్రావధాన్లు గారి మాటల్లో వినండి. "ఎందుకే వొట్టినే వగచడం వొద్దంటుంటే ఆయింగిలీషు చదువులో పెట్టావ్. మొరకపొలం సిస్తంతా వాడి కిందయిపోతూంది. కిందటేడు పరీక్షఫెయిలయినాడు గదా! ఈ యేడు యెలా తగలేశాడో తెలియదు. మనకీ యింగిలీషు చదువు అచ్చిరాదని చెబితే విన్నావు కావు. మా పెద్దన్న దిబ్బావధాన్ల కొడుకుని యింగిలీషు చదువుకు పార్వతీపురం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

పంపించేసరికి వూష్టం వొచ్చి మూడ్రోజుల్లో కొట్టేశింది. బుచ్చబ్బి కొడుక్కి యింగిలీషు చెప్పిద్దామను కుంటూండగానే చచ్చినంత ఖాయలా చేసింది” అంటాడు. ఇదే నేటికీ వాస్తవ పరిస్థితి … ఈ రోజు లక్షలు పోసి చదివిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యల్ని చూస్తున్నాం. బ్రతుకు ప్రయాణానికి దారిదీపంగా ఉండాల్సిన విద్య, విద్యార్థి తలవద్ద మృత్యుదీపంగా తయారయ్యింది. పల్లెటూళ్లల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకొంటున్న విద్యార్థులు నాటుకోళ్లుగా, పెట్టుబడిదారి విద్యాసంస్థల్లోని విద్యార్థులు బ్రాయిలర్ కోళ్ళుగా అభివర్ణిస్తారు సమకాలీన ప్రసిద్ధ రచయిత పెద్దింటి అశోక్‌కుమార్. పరీక్ష ఫెయిలయిన వెంకటేశంతో ప్రొ॥ గిరీశం గారి మాటల్ని వినండి. “నేకూడా మీవూరొచ్చి పరీక్ష పాసయినావని మీ వాళ్ళతో చెబుతాను. అక్కడ నీకు చదువు చెప్పడానికి ఒచ్చినాని మీ వాళ్ళతో చెప్పు. శెలవు లాఖర్న నిన్ను టవును స్కూళ్లో పైక్లాసులో ప్రవేశపెడతాను” అంటాడు. విద్యావంతుడవుతున్నాడా అనేకన్న పై తరగతులకు వెళ్తున్నాడా! ర్యాంకులొస్తున్నాయా! అన్నదే నేటి పెట్టుబడిదారి వ్యవస్థలోని విద్యావిధానం! అదే నేటి సమాజం యొక్క అభిప్రాయం కూడా. ర్యాంకుల కోసం విపరీతమైన ఖర్చు, ర్యాంకుల వత్తిడితో ఆత్మహత్యలు జరుగుతున్న విషయం మనకందరికీ తెలిసిందే. చదువుకున్న వాళ్ళంతా విద్యావంతులు కాదు, విద్యావంతులంతా చదువుకున్న వాళ్ళు కాదు అని స్పష్టమైన అవగాహన గురజాడకు వుంది. విద్యా కేవలం ఉపాధి, ఉద్యోగాల కోసం కాదు. విద్య అంతిమలక్ష్యం మనిసి జ్ఞానవంతుడు కావడం. అందుకే గురుజాడ “జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును” అని చెప్పాడు.

నటవిటగాయకులు విద్య నేర్చుకొవడానికి అర్హతలేదంటాడు భూస్వామిక వ్యవస్థ ప్రతినిధి అల్లసానిపెద్దన. (ఆయుర్వేదం – మను 5–9) కానీ కరటకశాస్త్రి తన శిష్యుడు మహేశంతో నాటకాల్లో వేషం వేయిస్తుంటాడు. ప్రాచీన భూస్వామ్యవ్యవస్థలో నటులు అగ్రవర్ణానికి చెందిన బ్రాహ్మణులైనా సరే చులకనగా చూసేవారు. తెలుగులో నాటకం ఆధునిక కాలం వరకూ ఆవిర్భవించకపోవడానికి, నటుల్ని తక్కువగా చూడటం కూడా ఒక కారణం! పెట్టుబడిదారి వ్యవస్థ స్థిరపడుతున్న దశలో బ్రాహ్మణులు విద్యార్థులను చేరదీసి విద్యాబుద్ధుల్ని చెప్పడం, వారితో నాటకాలు వేయించడం కూడా ఒక సామాజిక పరిణామం. గురజాడ కాలంలో తమ విద్యార్థులతో నాటి గురువులు నాటకాలు వేయిస్తుండేవారు. (వీరేశలింగం పంతులు వంటి వారు తమ శిష్యులతో నాటకాలు వేయించేవారు). పాశ్చాత్య సాహిత్య ప్రభావం వలన నాటకం తెలుగులో ఆవిర్భవించింది. బ్రాహ్మణులు విద్యార్థులను తమ ఇళ్లలో వుంచుకొని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

విద్యాబుద్ధుల్ని నేర్పేవారు. అప్పుడే దేశంలోకి ప్రవేశించిన నాటకాలను దేశీయంగా ప్రదర్శించేవారు. అలా చాలామంది గురువులు తమ విద్యార్థుల చేత ఆంగ్లాంధ్ర నాటకాలలో తర్ఫీదునిచ్చి నాటక ప్రదర్శన చేయించే వారు. ఆ చారాత్రక సందర్భాలను మహేశం పాత్ర ద్వారా గురజాడ సమర్థవంతంగా నిర్వహించారు. మహేశం కరటకశాస్త్రి శిష్యుడు. కరటకశాస్త్రి తన శిష్యుడిచేత బాలవధువుగా నటింప జేయించి మరొక బాలికా వివాహాన్ని నివారించగలిగాడు.

కరటకశాస్త్రి తన చెల్లెలు వెంకమ్మ కూతురు సుబ్బిపెళ్ళిని నిలిచిపోవడానికి సహకరిస్తే తన కూతుర్నిచ్చి ఇల్లరికం వుంచుకుంటానంటాడు తనశిష్యుడు మహేశంతో! గురువు కూతుర్ని వివాహం చేసుకోవడాన్ని తప్పుపడుతుంది భూస్వామ్యవ్యవస్థ! "గురువుకు శిష్యులు పుత్రులు" అని నన్నయమాట! ఇంటర్మీడియట్‌లోని కచదేవయాని కథను పాఠ్యాంశంగా చేర్చడం మీద రెండు దశాబ్దాల క్రిందట తెలుగుసాహిత్య లోకంలో తీవ్రదుమారమే చెలరేగింది కూడా! విద్యాబుద్ధుల్ని నేర్చుకోవడానికొచ్చిన విద్యార్థులు గురుపత్నులను, గురువు కూతుర్లను లోబరచుకోవడం భూస్వామ్య, పెట్టుబడివ్యవస్థల్లో రెండింటా వుంది. ఇటువంటి సంఘటనలు ఆ కాలం నుండీ నేటికీ అనేకం జరుగుతున్నాయి. ఇప్పుడూ మనం చూస్తున్నాము. అలాగే తారాశశాంకము, కచదేవయాని సంఘటనలు ప్రాచీన సాహిత్యంలోని ప్రముఖ ఉదాహరణలు. కూతుర్ని చదివించాలని ఆలోచించకుండా, బాల్యవివాహం చేస్తానని చెప్పడమే కాక, కూతుర్నే బేరం పెట్టిన బాధ్యతా రహితుడు కరటకశాస్త్రి! ఇంగ్లీషు నేర్పిస్తానని కూడా శిష్యుడికి కరటకశాస్త్రి ఆశ చూపుతాడు మహేశం గురువు దర్శకత్వం చేస్తున్న నాటకాల్లో వేషం వేస్తున్న శిష్యుడు. గురువు తన కూతుర్ని ఇచ్చి వివాహం చేస్తానని ఆశచూపితే, బాల వధువు వేషం వేస్తాడు నాటకంలో! ఇంకో విషయం వుంది. దేశీయభాషల్లో చదువుకుంటున్న వారు ఎంతటి నిర్లక్ష్యానికి గురవుతున్నారో చెప్పాల్సిన అవసరం లేదు. అదేవిధంగా ఆంగ్ల, దేశీయ విధానాలకు దూరంగా వున్న ఎందరో బాలలు వీధుల్లో వేషాలేసుకుంటూ వీధి బిచ్చగాళ్లుగా బతుకు వెళ్ళదీస్తున్నారు. బాల్యం చెదిరిన వీధి వేషగాళ్ళ గురించి చంద్రశేఖర శాస్త్రి చెప్పినట్లు "ఈ ప్రశ్నకు జవాబు తెలిశాకే మనం ప్రగతి గురించి మాట్లాడుకుందాం" (బాలంజనేయులు–చం! – ఒక కత్తులవంతెన కవితా సంపుటి).

"యిక మీర్నాతో మాట్లాడకండి. మీవల్ల నాకు ఒచ్చిందల్లా చుట్టుకాల్చడమొక్కటే" అని గిరీశాన్ని నిలదీసాడు వెంటేశం. "నాకు నాల్రోజులికోశ్లోకం చెప్పడానికి శ్రద్ధ లేదుకదా" అని కరటకశాస్త్రిని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ప్రశ్నిస్తాడు మహేశం! రెండు వ్యవస్థలకూ – వీరిద్దరూ ప్రతినిధులు! “ఆచార్యదేవోభవ – గురుబ్రహ్మ గురువిష్ణు” అని గురువు భగవంతుడని చెప్పిన వ్యవస్థను నిలదీస్తున్నారు. గురువు దేవుడు కాదు మనిషి అని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో దారితప్పిన ఉపాధ్యాయుల్ని విద్యార్థులే దేహశుద్ధి చేస్తున్న సంఘటల్ని చూస్తున్నాం.

“వెంకడికి యింగిలీషొచ్చునని యేం గట్టిగా వుంది” అనే మహేశం మాట ఆంగ్ల మాధ్యమంలో చదువుకునే విద్యార్థులు స్థానికభాషల్లో చదువుకొనే పేదవిద్యార్థుల్ని చులకనగా చూడటాన్ని తెలియజేస్తుంది. అది ఆనాటి నుండీ ఈనాటికీ జరుగుతున్న విషయం! గణితం, సైన్సు సబ్జెక్టులు చదువే విద్యార్థులు ఆర్ట్సు విద్యార్థుల్ని తక్కువగా చూడటం కూడా ఇందులో భాగమే. మహేశం చదువుకొనేది కాళిదాసు కుమార సంభవం లాంటివి. వెంకడు సంస్కృత పుస్తకాలతో పాటు గోష్జియామెట్రి, బాస్ అల్జీబ్రా, శ్రీనివాసయ్యర్ అర్థమెటిక్, జాగ్రఫీ, మాథమేటిక్స్ చదువుతాడని ప్రొ॥ గిరీశంగారి నోటి నుండి వింటాం. నేటి పోటీపరీక్షలకు అర్థమేటిక్ అతి ప్రధానమైన అంశం. దేశీభాష లెవరిక్కావాలి అంటే “దరిద్రులిక్కావాలి” అనే మహేశం మాటలు నేటి పేద విద్యార్థుల విద్యావిధానానికి ప్రతిబింబాలు. ఆడపిల్లలు అమ్మ కడుపుల్లో ఉండగానే అమ్మకం చేయించింది భూస్వామ్యవ్యవస్థ. ఆడపిల్ల అమ్మ కడుపులో వుండగానే భ్రూణహత్యలు చేస్తోంది  పెట్టుబడిదారి వ్యవస్థ! స్త్రీలకు విద్య అవసరం లేదంటాడు (వేయిపడగలు నవలలో) విశ్వనాథ. కానీ ఆధునిక మహిళ చరిత్రను తిరిగిరాస్తుదంటాడు గురజాడ.

“యీ యింగిలీషు చదువులు  లావైన కొద్దీ  వైదీకులే అన్నమాటేవిటి అడ్డమైన జాతులవాళ్ళకీ ఉద్యోగాలవుతున్నాయి గానీ” అన్న రామప్పంతుల అసహనం వెనుక నాటి సామాజిక నేపథ్యం వుంది. ఆనాటి మిషనరీ స్కూల్ల పుణ్యమాని దళితులు, వెనుకబడిన కులాలవాళ్ళు ఆంగ్ల ప్రభుత్వంలో చిన్నాచితకా ఉద్యోగాలు చేస్తున్నారు. ఆ మాటలు గురజాడకున్న గొప్ప దార్శినికతను తెలియజేస్తాయి. దళిత వెనుకబడిన కులాలు చదువుకొని దూసుకొస్తున్న కాలమిది. నేటి అనేక అస్తిత్వ ఉద్యమాల వెనుకనున్న అసహనం ఆనాటి మాటల్లోనే స్పష్టంగా ధ్వనిస్తోంది. తృతీయాంకం మూడవస్థలములో “టూబర్డ్స్ యట్ వన్ షాట్ యిలాంటి అట్టర్లీ యిన్నోసెంట్ విడోని వొప్పించి తీసుకు పోయిపెళ్ళాడితే మజా, ప్రయోజకత్వమూ గాని, రెండేసి మూడేసి సంతానాలు కలిగి తురకాడితోనో దూదేకులవాడితోనో లేచిపోవడానికి సిద్ధంగా వున్న దండుముండల్ని విడో మారాజే చేసుకుంటే హెల్” అని గిరీశం స్వగతంగా అనుకునే మాటలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

కూడా ఆలోచించదగినవి. ఈ మాటలు విన్న తర్వాత చలం మైదానం గుర్తుకొచ్చింది. అంతేగాక ముస్లిం అస్తిత్వ ఉద్యమం స్ఫురణ కొస్తుంది.

తరతరాలుగా బట్టీపట్టి వల్లె వేయడం, ధారణ చేయడమే భారతదేశ విద్యావిధానం! ఇది భూస్వామిక వ్యవస్థ. అంతకుముందున్న వ్యవస్థల అనుసంక్రమణమే ఈ బట్టీ పట్టడం. ఇప్పుడు కార్పొరేట్ పెట్టుదారి విద్యాసంస్థలు చేస్తున్నది కూడా బట్టీ మంత్రమే! భట్టి విక్రమార్కమంత్రం చక్కగా ఫాలో అయితేనే ప్రతిభావంతుడైన విద్యార్థిగా నేడు పరిగణిస్తున్నారు. "యిప్పటి మట్టుకు వేదంలాగే భట్టీయం వేయిస్తారు" అని గిరీశం కూడా చెప్తాడు. అంటే భూస్వామ్య పెట్టుబడిదారి వ్యవస్థల విధానాల్లో మౌళికమైన విధానాల్లో ఒకటి యధాతథంగా వున్నది. ఈ గిరీశం మాటకు ప్రొ॥ క్రిష్ణకుమార్ గారి మాటలు గుర్తుకొస్తున్నాయి. "భారత జాతీయోద్యమం తనదైన విద్యావిధానాన్ని రూపొందించుకోలేదు" అన్నారు. పూనాడక్కన్ కాలేజ్‌లో నేను చదువుతున్నప్పుడు ది ఇలెవన్‌కాజస్ ఫర్ది డిజనరేషన్ ఆఫ్ ఇండియాను గూర్చి మూడు ఘంటలు ఒక్కబిగిని లెక్చర్ ఇచ్చేసరికి ప్రొఫెసర్లు దంగయిపోయినారు" అన్న గిరీశం మాటను కూడా ఆలోచించాలి. "1980 వరకూ విశ్వవిద్యాలయాలకూ సమాజానికి సంబంధం వుండేది. ఆ తర్వాత కాలంలో క్రమంగా ఆ సంబంధం తెగిపోయింది అని" క్రిష్ణకుమార్ చెప్పారు. వలస పాలనలో వున్న కాలేజ్‌లు, విశ్వవిద్యాలయాలకూ భారతసమాజానికి సంబంధాలుండేవి. అందుకే విద్యాసంస్థల నుండి గొప్ప గొప్ప జాతీయోద్యమనాయకులు పుట్టుకొచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన కేవలం ముప్పయి సంవత్సరాల్లోనే ఆ సంబంధం తెగిపోవడం ఎంత దురదృష్టం!

మొత్తానికి గిరీశం గారు చదువుకున్నది పూనా దక్కన్ కాలేజిలో! మద్రాసు, కలకత్తాలో వున్న విశ్వవిద్యాలయాల్లో కాకుండా పూనా దక్కన్ కాలేజ్ గురించి గురజాడ చెప్పడం చాలా ఆశ్చర్యం! పూనా దక్కన్ కాలేజ్‌లో చదువుకొన్న బాలగంగాధర్ తిలక్ వినాయక ఉత్సవాల పేరుతో ప్రజల్లో జాతీయతను పాదుకొల్పే ప్రయత్నం మొదలు పెట్టింది 1885లోనే సుమా! 1892లోనే గురజాడ కన్యాశుల్కం రాశారు. అంతేగాదు పూనా ప్రస్తావన కన్యాశుల్కం నాటకంలో దాదాపు, 4,5 సార్లు వస్తుంది. వితంతు పునర్వివాహాలు పూనాలో జరుగుతుండేవి. సౌజన్యరావు పంతులు బుచ్చమ్మను పంపేది కూడా పూనా విలేజి హోమ్‌కే! దోండోకేశవ్ కర్వే విడో మ్యారేజ్ అసోసియేషన్ 1883లోనే పూనాలో ప్రారంభించారు. రాజమండ్రిలోని వితంతు పునర్వివాహాలు చేయిస్తున్న వీరేశలింగం గారి దగ్గరకు బుచ్చమ్మను ఎందుకు పంపలేదు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

గురజాడ. ఇందుకు కొన్ని ప్రత్యేక కారణాలున్నాయి. గిరీశం దేశ స్వాతంత్ర్యం తర్వాత చట్టసభల్లోకి ప్రవేశించినట్లు ఒక ప్రసిద్ధ విమర్శకుడు చెప్పివున్నాడు. 2000 సంవత్సరం దాకా గిరీశం చట్టసభల్లోనే వుండే అవకాశం వుంది. 2000 సం॥ తర్వాత మీడియారంగం చాలా బలపడింది. 2010 తర్వాత సోషల్ మీడియా మనముందు కొచ్చింది. మధురవాణి, పూటకూళ్ళమ్మ, అగ్నిహోత్రావధాన్లు, కరటకశాస్త్రి, వెంకమ్మ, సౌజన్యరావు పంతులు వంటి వాళ్ళు తక్కువ కాలంలోనే గిరీశాన్ని మోసకారిగా తెలుసుకుంటారు. అందువల్ల ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం గిరీశానికి కష్టం. మీడియా, సోషల్ మీడియా కాలంలో గిరీశం చట్టసభల్లోకి పునః ప్రవేశం చేయలంటే కొంతకష్టమే! అందువల్ల గిరీశం విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా మారిపోయే అవకాశం వుంది. బుచ్చమ్మతో మాట్లాడుతూ "సోషల్ రిఫారమ్ అనే బండికి రెండుచక్రాలున్నాయి, ఒకటి విధవా వివాహం, రెండు నాచ్చికొశ్చిన్" అని ఇంట్రడ్యూజ్ చేసుకుంటాడు. కన్యాశుల్కం నాటకంలో "స్పేస్ లేకపోవడం వల్ల 'సంస్కర హృదయం' అనే కథను ప్రత్యేకంగా రాశారు. రసాయన శాస్త్ర ఆచార్యులు రంగనాథయ్యరు వేశ్య అయిన సరళ పట్ల ప్రవర్తన, వారి మధ్య జరిగే సంభాషణా నాటకంలో సౌజన్యరావుకి మధురవాణికి జరిగే సంభాషణలు సన్నివేశాలు రెండు భిన్నధృవాలు. ఆనాటి రిఫార్మర్స్ అని చెప్పుకున్న వాళ్లలో చాలామంది ఇటువంటి మోసగాళ్ళేనని తోస్తుంది. బెంగాల్ రచయిత యోగీంద్రనాథ ఛటోపాధ్యాయ రాసిన 'లీలామోయి" (1891) నవలలో కూడా ఇటువంటి సన్నివేశమే వుంది. సంస్కర్తలుగా చెప్పబడుతున్న వారిలో గోముఖవ్యాఘ్రాల్లాంటి వ్యక్తులుండేవారని అర్థమవుతుంది. వారే ప్రొఫెసర్ రంగనాథయ్యర్, ప్రొఫెసర్ గిరీశం గార్లు. 'జంఘపోస్ప' ఉపయోగపడింది కాబట్టి గిరీశం బ్రాహ్మణుడు! గిరీశం కిరస్తానం వాడని రామప్పంతులవాదన. ఇవి ఇలావుంటే నేను కవిని, రిఫార్మర్‌ని అని మాటిమాటికీ చెప్పుకుంటాడు గిరీశం. సంస్కర్త హృదయం కథ స్త్రీలపట్ల నిరంతరం కాముకదృష్టి (ఇవి గిరీశం గుణాలుతో చూసే మగవారి గురించి రాశారు. పరిశోధక విద్యార్థినులను లైంగికంగా హింసిస్తోన్న ఆచార్యుల గురించి పత్రికల్లో టీవీల్లో చూస్తున్నాం. నానా ఇబ్బందులు పడి పరిశోధక విద్యార్థులు ఆవిష్కరించిన అంశాలు అనేకం ఆచార్యుల ఖాతాల్లోకి వెళ్ళిపోవడం కూడా చూస్తున్నాం.